వరదధాటికి కొట్టుకుపోయిన డైవర్షన్ రోడ్డు

పోలోనివాగు వద్ద ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

అయిజ, ఆగస్టు 21: అయిజ–ఎమ్మిగనూర్ అంతర్రాష్ట్ర రహదారిలోని పోలోనివాగుపై ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు వరద ధాటికి కొట్టుకుపోవడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. కనీసం బైక్‌లు కూడా వెళ్లేందుకు అనువుగా లేకుండా పోయింది. అయిజ మండలంలోని తుపత్రాల, మేడికొండ, కిసాన్‌నగర్, పులికల్, రామాపురం, బైనపల్లి, కొత్తపల్లితోపాటు ఏపీలోని నాగల్‌దిన్నె, ఎమ్మిగనూర్, ఆదోని, మంత్రాలయం, కర్ణాటకలోని బళ్లారికి నిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి. పోలోనివాగుపై రూ.2.50 కోట్లతో నిర్మిస్తున్న వంతెన కొట్టుకుపోవడంతో ప్రయాణం ప్రయాసగానే మారింది. డైవర్షన్ రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ మహేశ్‌ను వివరణ కోరగా.. డైవర్షన్ రోడ్డుకు మట్టి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రెండురోజుల్లో మట్టి తరలించి రాకపోలకు అనువుగా మారుస్తామని వెల్లడించారు.

విద్యుత్ ఏడీఈ కార్యాలయం వద్ద నిరసన

ఏడీఈ కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న బైరాపురం గ్రామస్తులు

అలంపూర్, ఆగస్టు 21: మండలంలోని బైరాపురంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఫోన్ చేసినా పట్టించుకోకపోవడంతో గ్రామానికి చెందిన మహిళలు, వృద్ధులు, రైతులు మంగళవారం రాత్రి అలంపూర్ చౌరస్తాలోని విద్యుత్ ఏడీఈ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. నాలుగు రోజులుగా లోవోల్టేజీ కారణంగా గ్రామంలో లైట్లు వెలగడం లేదని, ఫ్యాన్‌లు తిరగడం లేదని మినుకుమినుకుమంటూ కాలం వెల్లదీస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక లోడ్ పడడంతో లోవోల్టేజీతో దీపాలు సరిగా వెలగక ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండురోజుల కిందట ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోగా.. అధికారులు పట్టించుకోవడంతో గ్రామస్తులే మంగళవారం రాత్రి జీపీ ట్రాక్టర్‌పై ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై ఏడీఈ మక్బూల్ బాషా వివరణ కోరగా.. గ్రామంలో నెలకొన్న సమస్యపై సిబ్బంది వెంటనే స్పందించి రాత్రికిరాత్రే ట్రాన్స్‌ఫార్మర్ బిగించినట్లు తెలిపారు. అంతకంటే ముందు ఉదయం రెండు ట్రాన్స్‌ఫార్మర్లు మార్చినా ఫలితం లేకపోయిందని, తర్వాత ఎక్కువ కెపాసిటీ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ బిగించడంతో సమస్య తొలగిపోయిందని వివరించారు.

బస్సులో పుట్టిన బిడ్డకు శాశ్వత ప్రయాణ కార్డు

బస్సులో పుట్టిన బిడ్డకు లైఫ్ టైం ఫ్రీ బస్సు కార్డు అందజేస్తున్న ఆర్ఎం

వనపర్తి టౌన్, ఆగస్టు 21: ఆర్టీసీ బస్సులో రాఖీ పండుగ నాడు పుట్టిన చిన్నారికి లైఫ్ టైం బస్సు ప్రయాణం వర్తించేలా తల్లిదండ్రులకు కార్డును అందజేసినట్లు ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి తెలిపారు. గద్వాల డిపో బస్సులో రాఖీపౌర్ణమి నాడు గర్భిణి సంధ్య చిన్నారికి జన్మనిచ్చింది. సుఖ ప్రసవమయ్యేలా సేవలందించిన కండెక్టర్ భారతిని బుధవారం అభినందిస్తూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు చిన్నారి తల్లిదండ్రులకు లైఫ్ టైం ఫ్రీ బస్సు ప్రయాణ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ.. విధినిర్వహణలో సేవా దృక్పథాన్ని అలవర్చుకొని సంస్థ ప్రతిష్ఠను పెంచాలని కోరారు. సేవాభావంతో విధులు నిర్వహించిన బస్సు డ్రైవర్, కండక్టర్‌కు ఎండీ ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారని గుర్తుచేశారు.

బస్టాండ్‌లోనే రక్షాబంధన్

వనపర్తి బస్టాండ్‌లో విధుల్లో ఉంటూ రక్షాబంధన్ నిర్వహించిన ఘటన బుధవారం చోటుచేసుకున్నది. వనపర్తి డిపోలో పెద్దమందడి మండలం దొడగుంటపల్లికి చెందిన రాధ కండక్టర్‌గా పనిచేస్తున్నది. చెల్లి రాఖీ కట్టేందుకు రాకపోవడంతో సోదరుడు నరేశ్ బస్టాండ్ ఆవరణంలో రాఖీ కట్టించుకొని చెల్లికి కానుక బహూకరించారు. కార్యక్రమంలో డీఎం వేణుగోపాల్, సిబ్బంది ఉన్నారు.

ముంపునుంచి కాపాడాలి

చిన్నోనిపల్లి రిజర్వాయర్‌లో వరద నీరు

గట్టు, ఆగస్టు 21: చిన్నోనిపల్లి రిజర్వాయర్ ముంపునుంచి తమను కాపాడాలని నిర్వాసితులు కోరుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు నిండి చిన్నోనిపల్లిలోకి వరద నీరు వచ్చే అవకాశం ఉందని వాపోతున్నారు. దీంతో రాత్రుల్లో నిద్రాహారాలు మాని గ్రామంలో గడపాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇబ్బందుల నుంచి తమకు ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుని గ్రామంలోకి వరద రాకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు
వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం.
జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

వైద్యకళాశాల నిర్మాణాల్లో వేగం పెంచాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి
- జిల్లా వ్యాప్తంగా విస్తృత పర్యటన

వనపర్తి,ఆగస్టు21(నమస్తే తెలంగాణ): వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం వైద్య కళాశాలను సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. అక్టోబర్‌లో రానున్న మూడోబ్యాచ్ మెడికల్ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పనులు చేయాలన్నారు. సెప్టెంబర్ 20నాటికి బాలికలు, ప్రిన్సిపాల్ వసతి గృహాలను పూర్తిచేయాలని సూచించారు. రోడ్లు, విద్యుత్, తాగునీరు, ప్రహరీ, మెయిన్ గేట్ పూర్తి చేయాలన్నారు. కళాశాలలో తరగతి గదులు, బాలురు, బాలికల హాస్టల్స్, సిబ్బంది కార్యాలయ చాంబర్‌లను డిసెంబర్ 25నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. రూ.184కోట్లతో నిర్మిస్తున్న కళాశాల భవనాలకు ఇప్పటికే రూ.90కోట్లు ఇవ్వడం జరిగిందని, ఇప్పటివరకు జరిగిన పని, వాటికి బిల్లు చేసి సర్పించాలన్నారు. కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ సునందిని, ఆర్‌అండ్‌బీ ఈఈ దేశ్యానాయక్, డీఈ సీతారామస్వామి, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తిచేయాలి

చిన్నంబావి, ఆగస్టు 21: అమ్మ–ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం మండలంలోని పెద్ద మారుర్ జెడ్పీహెచ్ఎస్, మనఊరు మన బడి కింద మంజూరై నిలిచిపోయిన పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అమ్మ–ఆదర్శ పాఠశాల ద్వారా మంజూరు చేసిన పనులు త్వరగా పూర్తి చేయాలని, పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేయించి విద్యార్థులు ఆటలాడుకునేందుకు అందుబాటులోకి తేవాలని ఎంపీడీవో రమణారావును ఆదేశించారు. అదేవిధంగా పదో తరగతి గదికెళ్లి విద్యార్థులకు లెక్కలు ఇచ్చి పరిష్కరించాలని సూచించారు. సమాధానాలిచ్చిన విద్యార్థులకు కలెక్టర్ నోట్ బుక్స్‌ను బహూకరించారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజు, తాసీల్దార్ ఇక్బాల్, డీటీ శ్రీనివాస్, ఎంపీవో రామస్వామి, అధికారులు, హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఫీవర్ సర్వే పెంచాలి

పాన్‌గల్, ఆగస్టు 21: దవాఖానకు జ్వరం లక్షణాలతో వచ్చిన ప్రతివ్యక్తికి రక్తనమూనాలు సేకరించి పరీక్షలు చేయించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీని బుధవారం కలెక్టర్ సందర్శించారు. ల్యాబ్‌తోపాటు మందుల స్టాక్, ఈడీడీ రిజిస్టర్లు పరిశీలించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రూపొందించిన చేతి కరపత్రం ప్రతి ఇంటికి ఇచ్చి అవగాహన కల్పించాలని ఎంపీడీవో గోపాల్‌రావును ఆదేశించారు. కేజీబీవీలో నెల కొన్న వసతులను పరిశీలించారు. పాఠశాలకు నూతన ప్రహరీ ఫెన్సింగ్, తాగునీటి బోర్‌వెల్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. బండపల్లి శివారులో క్రాప్ బుకింగ్ కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు, ఎంపీడీవో గోపాల్‌రావు, పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్, హరిత తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

వీపనగండ్ల, ఆగస్టు 21: ప్రభుత్వ నింబంధనల మేరకు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ, జెడ్పీహెచ్ఎస్ బాలికలు, ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మార్కెటింగ్ వస్తువుల తయారీ డేట్‌ను తప్పకుండా పరిశీలించాలని కేజీబీవీ ఎస్‌వో అరుణకు సూచించారు. బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తిని నాణ్యమైన భోజనం అందించాలని హెచ్ఎం మంజులకు సూచించారు. ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణం స్థితిగతులను పరిశీలించారు. అసౌకర్యమైన పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రావుకు ఆదేశించారు. వీపనగండ్ల, కల్వరాలలో పొలాల వద్ద ఆపి రైతులతో మాట్లాడి రుణమాఫీ, కాల్వల ద్వారా సాగునీటి సరఫరా అంశాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట వివరాలను ఆన్‌లైన్‌లో చేయాలని ఏఈవో రజితకు సూచించారు. ఏడీఏ చంద్ర శేఖర్‌తో మాట్లాడి జిల్లా వ్యాప్తంగా పంటసాగు నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. భీమా ఎస్‌సీకి ఫోన్‌చేసి ప్రమాదానికి గురైన కాల్వలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

విద్యార్థికి నోట్‌బుక్ బహూకరిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, ఆగస్టు 21: భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో భూముల క్రబద్ధీకరణ కొరకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత టీం సభ్యులైన రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్,మున్సిపల్ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించే విధంగా అందరూ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గ దర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించుకొని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సర్వేనెంబర్లు, ప్లాట్ అప్లికేషన్‌ల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఈనాం భూమి వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే ముందు అవి ప్రైవేట్ స్థలమేనా లేక ప్రభుత్వ స్థలమా అన్నది పక్కాగా నిర్ధారించుకోవాలన్నారు. ప్రభుత్వ భూములైతే ఎట్టి పరిస్థితిలో వాటిని రెగ్యులర్ చేయవద్దన్నారు. ఈ విషయంలో తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. 2020లో వచ్చిన దరఖాస్తులను మాత్రమే రెగ్యులర్ చేయాలని, అందుకు అవసరమైన పత్రాలను సరి చూసుకోవాలన్నారు. టీం సభ్యులందరూ సమన్వయంతో పనిచేస్తూ మొదటిరోజు కనీసం 100దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ టీం సభ్యులకు వచ్చిన దరఖాస్తుల పరిష్కారం తెలిపే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాసరావు, నర్సింగరావు, పంచాయతీ అధికారి శ్యాంసుందర్, టీపీవో కుర్మయ్య పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

'మహిళా శక్తి'ని పక్కాగా నిర్వహించాలి

మహిళా శక్తి పథకం లక్ష్యాలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో మహిళా శక్తి పథకం పురోగతిపై బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా శక్తి పథకం కింద జిల్లాలోని అన్ని మండలాల్లో కార్యాచరణ ప్రకారం లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మైక్రోఎంటర్‌ప్రైజెస్, స్కూల్‌యూనిఫాం స్టిచ్చింగ్ యూనిట్లు, ఫ్లోర్ మిల్ యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మిల్క్‌పార్లర్లు తదితర విభాగాల్లో నెలవారీగా యూనిట్ల గుర్తింపు, టార్గెట్ల ప్రగతిపై మండలాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం యూనిట్ల అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ వివరించారు. అన్ని మండలాల్లో లక్ష్యాలకనుగుణంగా మహిళా శక్తి పథకాల అమలుకు సంబంధించి యూనిట్ల ఏర్పాటు, బ్యాంకు రుణాల సమీకరణ, నెలవారీ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. మండలాల వారీగా సాధించిన పురోగతి వివరాలు కచ్చితంగా ఉండాలన్నారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తానన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనలో ఏపీఎంలు, డీపీఎంలు పూర్తి బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. అమలులో లోపాలకు తావులేకుండా పనిచేయాలన్నారు. సమావేశంలో అధికారులు నర్సింగరావు, అయ్యపురెడ్డి, నర్సింహులు, విలాస్ రావు, రామ్మూర్తి, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

'మల్లమ్మకుంట' పూర్తిచేయాలి



సీఎంను కలిసిన ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి

వడ్డేపల్లి, ఆగస్టు 21: మల్లమ్మ కుంట రిజర్వాయన్ పనులు త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఆర్డీఎస్ ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి కోరారు. బుధవారం ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సీఎంను కలసి వివరించారు. సీఎం స్పందిస్తూ తప్పనిసరిగా త్వరగా పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. బింగిదొడ్డి దొడ్డప్ప, దేవేందర్, శ్రీను, కొంకల నాగరాజులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

అమరచింత, ఆగస్టు 21: మద్యం మత్తులో వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం మండలంలోని సింగంపేటలో చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన విష్ణు గౌడ్(39) గతంలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ మద్యానికి బానిసయ్యాడు. ఎప్పటిలాగే మద్యం సేవించి గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకున్నాడు. గమనించిన చుట్టుపక్కన రైతులు కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతుడికి భార్య భార్గవితోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషయంపై తమకెలాంటి ఫిర్యాదు రాలేదని అమరచింత ఎస్సై సురేష్ తెలిపారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

పెబ్బేరు, ఆగస్టు 21: మండలంలోని కొత్తసూగూరులో బుధవారం విద్యుదాఘాతంతో మహిళ మృతిచెందిన ఘటన చోటుచేసుకున్నట్లు ఎస్సై హరిప్రసాదరెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం..గ్రామానికి చెందిన ముంత రాజు భార్య సువర్ణ(39) ఇంటి వద్ద ఇనుప రాడ్డుకు కట్టేసిన గొర్రెపిల్లను విడిచేందుకు ప్రయత్నించగా.. విద్యుద్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సువర్ణ కుటుంబానికి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆర్థిక సాయం చేశారు. ఆయన పంపిన రూ.5వేలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మీడియా సెల్ కన్వీనర్ అశోక్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

పాముకాటుతో విద్యార్థి..

ఎర్రవల్లి చౌరస్తా, ఆగస్టు 21: పాముకాటుకు విద్యార్థి మృతి చెందిన ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం ప్రకారం.. గొపల్‌దిన్నెకు చెందిన బజారి కొడుకు వేణుగోపాల్(9)4వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం రాత్రి గుడిసెలో నిద్రిస్తుండగా రాత్రి 10గంటల సమయంలో పాముకాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు గద్వాల దవాఖానకు తరలించారు. వైద్యుల సూచన మేరకు కర్నూల్ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వయోవృద్ధులకు చేయూతనివ్వాలి

వనపర్తి టౌన్, ఆగస్టు 21: వయోవృద్ధులకు చేయూతనివ్వాలని జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ చీఫ్ డిపెన్స్ కౌన్సిల్ సభ్యుడు బాలనాగయ్య అన్నారు. బుధవారం జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వయోవృద్ధుల కేంద్రంలో జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ సభ్యుడు కృష్ణయ్య, ఆశ్రమ నిర్వాహకులు వెంకటేశ్వరమ్మ, వృద్ధులు ఉన్నారు.

రుణమాఫీకాని రైతులు సంప్రదించాలి

పెద్దమందడి, ఆగస్టు 21: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీలో భాగంగా మూడు విడుతల్లో మాఫీ కానీ రైతులు మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని ఏవో సైదులుయాదవ్ తెలిపారు. బుధవారం ఆయన ఏఈవోలతో కలిసి రుణమాఫీకానీ రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం తగదు

వడ్డేపల్లి, ఆగస్టు 21: పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలు, మేట్‌లు మొక్కల పెంపకంపై అశ్రద్ధ వీడాలని ఎంపీడీవో రామకృష్ణ సూచించారు. బుధవారం శాంతినగర్‌లో వీరితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఏకోపేడ్ మాకనామ్ ప్రోగ్రాం ఈనెల 22వ తేదీ చేపట్టాలని ఒక బ్యానర్ తయారు చేసుకొని 50 మంది లబ్ధిదారులను గుర్తించి, ప్లాంటేషన్ చేయాలని తెలిపారు. జియో ట్యాగింగ్ తప్పనిసరి అన్నారు.

పోలీస్ కుటుంబాలకు అండ

- ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, ఆగస్టు 21: పోలీస్ శాఖలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇటిక్యాల పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ జనవరిలో మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులకు మంజూరైన కార్పస్ ఫండ్ రూ.49,800, విడో పింఛను రూ.10వేల చెక్కులను జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఎస్పీ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో మృతిచెందిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. బాధిత కుటుంబానికి రావాల్సిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషిచేయాలని కార్యాలయ ఏవో సతీశ్‌కుమార్‌ను ఆదేశించారు. కార్యాలయంలో ఏవో సతీశ్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వ్యక్తిగత కారణలతోనే సెలవులో సీఐ

గద్వాల అర్బన్, ఆగస్టు 21: గద్వాల సర్కిల్ సీఐ భీంకుమార్ తన వ్యక్తిగత కారణంతో సెలవులో వెళ్లారు తప్పా.. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లలేవని డీఎస్పీ సత్యనారాయణ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. సీఐ సోదరుడికి అనారోగ్య సమస్య రావడంతో వారి బంధువులు దవాఖానలో చేర్పించారు. సోదరుడి పరిస్థితి విషయంగా ఉందన్న విషయం తెలుసుకొని సీఐ 3రోజులు సెలవులు కావాలని కోరితే.. సెలవులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. అంతే తప్పా.. ఎలాంటి రాజకీయ కారణాలు లేవని తెలిపారు. ఈ విషయం తెలుసుకోకుండా సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేయడం చట్టరీత్యానేరమని పేర్కొన్నారు.

గద్వాల బంద్ విజయవంతం

గద్వాలటౌన్/మల్దకల్, ఆగస్టు 21: బంగ్లాదేశ్‌లో దాడులను నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన గద్వాల, మల్దకల్ బంద్ విజయవంతమైంది. వ్యాపార, విద్యాసంస్థలు స్వచ్ఛందగా బంద్‌కు సహకరించాయి. కూడళ్ల వద్ద నిరసనలు చేపట్టి ర్యాలీలు నిర్వహించారు. ర్యాలీలో హిందూ సంఘాల నాయకులతో పాటు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ, హిందూవాహిని, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్, ఏబీవీపీ, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విమర్శలు మాని పరిష్కారం చూపండి

పెబ్బేరు, ఆగస్టు 21: పెబ్బేరు సంత స్థలం సమస్యను పరిష్కరించకుండా విమర్శలు చేసి చేతులు దులుపుకోవడం మంచి పద్ధతికాదని మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రెండు రోజుల కిందట నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి ఇక్కడికి వచ్చిన సందర్భంగా సంత స్థలం విషయాన్ని లేవనెత్తారన్నారు. అలాగే, ఎమ్మెల్యే మేఘారెడ్డి సైతం ఈ విషయాన్ని రాజకీయ అంశంగా మలుచుకొని అప్పుడప్పుడు విమర్శిస్తారన్నారు. ఈ నేపథ్యంలో అసలు సంత స్థలం వివాదానికి పరిష్కార మార్గాన్ని ఎవరూ మాపడంలేదన్నారు. ఈ విషయంలో మున్సిపాలిటీ అన్నివిధాల సహకరిస్తుందని చెప్పారు. తొమ్మిది నెలల కిందటే సంత స్థలం మొత్తం దక్కాలని మున్సిపల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఉమ్మడి జిల్లాకే చెందిన వారు కావడంతో.. సత్వరమే సమస్యను పరిష్కరించి పెబ్బేరు సంతను కాపాడాలని చైర్‌పర్సన్ కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు గోపిబాబు, రామకృష్ణ, ఎల్లారెడ్డి, పార్వతి, పద్మ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతికి బోధనానైపుణ్యం అవసరం

- వనపర్తి డీఈవో గోవిందరాజులు

వనపర్తి టౌన్, ఆగస్టు 21: విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు తమ బోధనానైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. ఇటీవల పరీక్షల విభాగ పక్షాన జిల్లాలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు బుధవారం ఒక్కరోజు వృత్తి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డీఈవో అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రాథమిక స్థాయిలో సుదీర్ఘకాలం పాటు పనిచేసిన ఉపాధ్యాయులు విద్యాబోధనలో ఉన్నత పాఠశాలల్లో ఆయా సబ్జెక్టుల్లో మెరుగైన బోధనను అందించడానికి ఓరియేంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైవిధ్యమైన కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే ఒక్క వనపర్తి జిల్లాలో శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా పరీక్షల విభాగ కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆలోచన నైపుణ్యం, సమస్యల సాధన, కృత్యాల భావనను మరింత లోతుగా, విస్తృతంగా నేర్పించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందన్నారు. శిక్షణకు 130మంది